వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 28 మే 2023

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**పులివెందుల, మే 27, ప్రభాతవార్త ః**



మాట్లాడుతున్న డీఎస్పీ వినోద్‌కుమార్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్‌లో జూదం, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ రాజు, ఎస్సై హుసేన్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. పులివెందులలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ బహిష్కరణ చేస్తామన్నారు. ఇటీవల పట్టణంలో వరుస సంఘటనల నేపథ్యంలో పోలీసులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి బందోబస్తు చేపడుతున్నట్లు వివరించారు.

## ప్రేమే విఫలమై యువకుడు ఆత్మహత్య

**వాల్మీకిపురం, మే 27 ప్రబాతవార్తః**



ఆత్మహత్య చేసుకున్న హరీష్‌కుమార్

ప్రేమ విఫలమైందని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని యార్థవాండ్లపల్లె వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు గుర్రంకొండ మండలం వంకాలయవారిపల్లెకు చెందిన రైతు కష్ణమూర్తి కుమారుడు హరీష్‌కుమార్(21) డిగ్రీ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని వాల్మీకిపురంలోని ఒక ఫైనాన్సు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈక్రమంలో వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె పంచాయతీ యర్తావాండ్లపల్లెకు చెందిన తన బంధువులు అమ్మాయిని ప్రేమించాడు. ప్రేమ విఫలమైందని మనస్తాపం చెందిన హరీష్ శుక్రవారం సాయత్రం తను ప్రేమించిన యువతి స్వగ్రామానికి చేరుకుని ఎవరూ లేని సమయం చూసి యువతి స్వగ్రామం సమీపంలోని ఒక విద్యుత్ టవర్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం గమనించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ కష్ణయ్య ఆద్వర్యంలో పోలీసుల బందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శవ పరిక్షా నిమిత్తం యువకుని మతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మతిపట్ల వారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

### 14, 16, 17 వార్డులలో నీటి సమస్య పరిష్కరిస్తాం - 34వ వార్డులో సీసీ రోడ్లను త్వరలో ఏర్పాటు చేస్తాం

### త్వరలో మున్సిపాలిటీ తరుపున పెట్రోల్ బంకు ఏర్పాటు - మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి

**బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి. సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు.

ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక నూతన మున్సిపల్ భవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య, డ్రైనేజీ కాలువల సమస్య కొన్ని ఏరియాలలో ఉన్నాయని, ఎక్కడ నీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఉన్నా వెంటనే అక్కడ ప్రజలకు సమస్యలు లేకుండా అధికారులు వెంటనే చొరవ తీసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇటీవల ఒక పత్రికలో బద్వేలు బోరుమంటుందని రావడం జరిగిందని, గత ప్రభుత్వంలో అభివృద్ధి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని, రూ.130 కోట్ల ప్రత్యేక నిధులతో సీసీ రోడ్లను ఇప్పటికే 50 శాతం పైగా పూర్తి చేయడం జరిగిందని, రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే శాశ్వతంగా ఉండే విధంగా అత్యంత వైభవంగా నూతన మున్సిపల్ భవనాన్ని కూడా నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఎక్కడ కూడా వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నప్పటికీ ఒక పత్రికలో బద్వేలు బోరుమంటుందని రావడంపై ఘాటుగా స్పందించారు. గత టీడీపీ పాలక వర్గంలో ఎటువంటి నిధులు లేక, అభివృద్ధి లేక ప్రజలు బోరుమంటుండేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఎంతగానో కృషి చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే కొంత మంది చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా తీసుకువెళ్ళిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కిందన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలను సచివాలయ సిబ్బంది, అధికారులు పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు కృషి చేయాలని మున్సిపల్ సమావేశంలో పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం 14వ వార్డు కౌన్సిలర్ సరిటాల హుస్సేన్ బీ, 16వ వార్డు కౌన్సిలర్ నిమ్మకాయల మణి, 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ వార్డులో నీటి సమస్య ఉందని, ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సకాంలో నీటిని అందించాలని మున్సిపల్ సమావేశం దృష్టికి వారు తీసుకుపోయారు. అనంతరం మున్సిపాలిటీ తరుపున హెచ్‌పి పెట్రోల్ బంకు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణకు పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అతి త్వరలోనే మున్సిపాలిటీ తరుపున పెట్రోల్ బంకును ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. అలాగే 31వ వార్డులో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బండి చెన్నయ్య మున్సిపల్ సమావేశం దృష్టికి తీసుకుపోయారు. పలు వార్డులలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ సమావేశం దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. స్పందించిన మున్సిపల్ ఛైర్మెన్ అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజలు అనేక రకాల సమస్యలపైన సచివాలయం, మున్సిపల్ కార్యాలయానికి వచ్చినప్పటికీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని, ముఖ్యంగా వార్డులలో డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, అలాగే నీటి సమస్య కూడా ఉందని, వార్డులలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సమావేశం దృష్టికి తీసుకుపోయారు. అనంతరం మున్సిపల్ సమావేశంలో అజెండాలోని పలు అంశాలను చదివి వినిపించారు. అజెండాలో వచ్చిన సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి చర్చీ వద్ద నుండి రహదారి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకుపోగా 31వ వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య చర్చీ నుండి ఆసుపత్రికి రహదారి ఏర్పాటును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మాలే రామచంద్రా రెడ్డి, మహమ్మద్ హసన్, మున్సిపల్ కమీషనర్ కృష్ణా రెడ్డి, మేనేజర్ముని కుమార్, డిఈ మోహన్ రెడ్డి, విద్యుత్ ఏఈ చిన్నయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఫోన్‌కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి

### - డిఎస్పీ మహబూబ్ బాషా

**రాయచోటి, మే 27ప్రభాతవార్త:**



ప్రజలు సైబర్ నేరగాళ్ల ఫోన్‌కాల్స్ సట్ల అప్రమత్తంగా ఉండాలని రాయచోటి డిఎస్పీ ఎస్. మహబూబ్ బాషా ప్రజలను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడతూ కొత్త నెంబర్స్ నుండి కాల్స్ వచ్చిన లేక ఏమైనా లింక్ వచ్చిన అదే విధంగా మీరు సదర్ యాప్ నందు కొంచెం డబ్బు ఇన్వెస్ట్ చేయండి మీ డబ్బు కొద్దిరోజుల్లోనే రెట్టింపు అవుతుందని కొత్త వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చిన ప్రజలు నమ్మవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు చాలా తెలివిగా మన యొక్క గుర్తింపు ధ్రువీకరణలను దొంగలించి ఖాతాల నుంచి డబ్బులు లూటీ చేస్తారని మనకు తెలియకుండానే మన పేరుతో రుణాలు తీసుకుంటారని అందుకే పాన్‌కార్డు, ఆధార్‌కార్డు ఖాతా, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు వివరాలను ఎట్టి పరిస్థితులో ్లనూ ఎవరికి తెలియజేయవద్దన్నారు. అలాగే క్రికెట్ బెట్టింగ్, కోడిపందెలు, మట్కా, జూదం, నాటుసారా, లిక్కర్ సంబంధించి సమాచారం ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసులకు సమచారం అందజేయాలని ప్రజలకు తెలిపారు. ప్రస్తుత వేసవిలో సెలవులు ఉండడంతో ఊర్లకు వెళ్లేవారు వారి యొక్క విలువైన వస్తువులు, డబ్బులు బంగారం తమతోపాటు తీసుకెళ్లాలని లేక బా ్యంకు లాకర్ నందు పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# 20 లక్షలతో సిసి రోడ్లు పూర్తి

### పగడాలపల్లె, లక్ష్మీనగర్‌వాసులు ఫలించిన ఆశలు

**రైల్వేకోడూరు రూరల్, మే 27 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే కొరముట్ల, ఉపసర్పంచ్ సాయిలను సన్మానిస్తున్న పగడాలపల్లె వాసులు

రైల్వేకోడూరు పట్టణంలో పగడాలపల్లె, లక్ష్మీనగర్‌లలో సిమెంట్ రోడ్లు లేకపోవడం ఎంతో అవస్థలు పడుతున్న సందర్భంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ తోట శివసాయిలకు స్థానిక పట్టణ ప్రజలు ఫిర్యాదు చేసిన సందర్భంలో ఎట్టకేలకు ఎమ్మెల్యే కొరముట్ల ఆదేశాలను ఉపసర్పంచ్ తోట శివసాయి వేగవంతంగా 20 లక్షలతో 2 చోట్ల సిసి రోడ్లు వేయడంతో గ్రామసు ్థల కోరికలు ఫలించినట్లు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పగడాలపల్లె, లక్ష్మీనగర్‌లలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తీరుతామని, ఇప్పటికే రైల్వేకోడూరు పట్టణంలో దాదాపు మట్టిరోడ్లు లేకుండా చేశామని అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రైల్వేకోడూరు నియోజకవర ్గంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లను నిర్మించి ప్రజల ఆశలను నెరవేరుద్దామని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో ఉపసర ్పంచ్ తోట శివసాయి చెప్పిన వెంటనే లక్షలాది రూపాయలు వెచ్చించి వేగవంతంగా సిసి రోడ్లను వేయడం శివసాయి నిజాయతికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఇప్పటికే రైల్వేకోడూరు గ్రామ పంచాయతిని అభివృద్ధి పథంలో నడిపించడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం లక్ష్మీనగర్, పగడాలపల్లెలో నివశిస్తున్న మహిళలు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును, ఉపసర్పంచ్ తోట శివసాయిలను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, చిట్వేలి వైసిపి కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, ఎపిటిడిసి డైరెక్టర్ నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, పట్టణ కన్వీనర్ రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గునిశెట్టి రమేష్, జనార్ధన్‌రాజు, రవూఫ్, కరిముల్లా, ప్రియాంక, వాటర్‌ప్లాంట్ రాజా, మహ్మద్ రత్నయ్య, మారెళ్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## గాలి, వానతో నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలు

**దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుడిపాడు, భీమునిపాడు, బుక్కాయపల్లె, అన్నపుసాత్రపుపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం పిడుగులు, వాన రావడంతో విద్యుత్తు స్తంభాలు నేలకొరిగి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో భారీ శబ్దాలతో గాలి, వర్షం రావడంతో సుమారు 40 విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయని అలాగే నాలుగు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు, రైతుల ట్రాన్స్‌ఫార్మర్లు కుప్పకూలిపోయాయని విద్యుత్తు అధికారులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం జరిగిన వాటిని తయారు చేస్తుండగా మరలా ఇప్పుడు కొన్ని పడిపోవడంతో విద్యుత్తు అంతరాయం తీవ్రంగా ఏర్పడింది. రెండు రోజుల్లో మరమ్మతులు చేసి విద్యుత్తు సరఫరాను మెరుగుపరుస్తామని ట్రాన్స్‌కో ఏఈ వీరారెడ్డి తెలిపారు.

## సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు.

**బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త :**

సైబర్ నేరాలపై మహిళా పోలీసులు మహిళలకు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో మహిళలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు వార్డులలో ఎక్కడైనా సైబర్ నేరాలు, ఇతర సంఘటనలు జరిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి వార్డు సచివాలయంలో మహిళా పోలీసులు వార్డులలో ప్రజా సమస్యలను గుర్తించాలని, సైబర్ నేరాలు జరగకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే దిశ యాప్‌ను మహిళలందరు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. మహిళలకు ఉన్న చట్టాలపై కూడా అవగాహన కల్పించి వారు ఉపయోగించుకునే విధంగా మహిళలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రతి మహిళా పోలీసు వార్డు పరిధిలో ఎటువంటి ప్రజా సమస్యలు ఏర్పడినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా పోలీసుల సేవలు ప్రజలకు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోలీసుశాఖలో బదిలీలు

### - జిల్లా ఎస్పీ గంగాధర్ రావు

**రాయచోటి, మే 27ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లో గత 5 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు కానిస్టేబుళ్లకు శనివారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్‌రావు జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో బదిలీల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందితో స్వయంగా మాట్లాడి వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలు, స్పోర్ట్స్ కోటాకు ప్రాధాన్యత కల్పించి, వివిద పోలీసుస్టేషన్లలో ఏర్పడిన ఖాళీలను బదిలీలతో భర్తీ చేశారు. బదిలీల్లో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జిల్లా ఎస్పీ వ్యవహరించి సిబ్బంది కోరుకున్న చోటుకు బదిలీ చేయడంతో పోలీసు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి. రాజ్‌కమల్, ఎస్‌బి సిఐ టి.వి. సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేట ఏరియా ఆసుపత్రిలో పనితీరు మెరుగుపడాలి

### పనిచేయలేకపోతే ఇష్టమున్నచోటికి వెళ్లిపోవచ్చు

### వైద్యం కోసం కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేకపోతే ఎలా?

### రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

**రాజంపేట అర్బన్, మే 27 ప్రభాతవార్త**



రాజంపేట ఏరియా ఆసుపత్రిలో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

100 పడకల ఆసుపత్రిని ప్రభుత్వం అభివృద్ధి చేసింది. 10 మంది పైబడి వైద్యులున్నారు. అవసరమైన మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అయినా కూడా ప్రజలకు వైద్యసేవలు అందించలేకపోతే ఏం ప్రయోజనమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రశ్నించారు. బాధ్యత గల ఆసుపత్రి ఇన్‌ఛార్జిగా ఉంటూ మీరే సక్రమంగా రాకపోతే ఎలా అని? ప్రశ్నించారు. ఇక్కడ పనిచేసేందుకు ఇబ్బందిగా ఉంటే ఇష్టమున్నచోటికి వెళ్లాలి. లేదంటే ఇన్‌ఛార్జి బాధ్యతలు సీనియర్ వైద్యులకు అప్పగించాలని ఎమ్మెల్యే సూచించారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో వైద్యులతో మేడా సమావేశం అయ్యారు. ఒపి మరింత పెరగాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. ఆసుపత్రికి వచ్చువారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. సమస్యలు ఉంటే చెప్పాలని సూచించారు. వంద పడకలు ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారితనం లేకపోతే ఎలా అన్నారు. రాత్రివేళ ఇద్దరు వైద్యులు డ్యూటీలో ఉండాల్సి ఉంటే ఒకరే ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇక్కడ వైద్యం అందించకుండా కడప, తిరుపతి ఆసుపత్రులకు రెఫర్ చేసే విధానం తగ్గించుకోవాలన్నారు. అందుకు ఏమి చేయాలో చెప్పాలన్నారు. ఆపరేషన్ చేయాలంటే మత్తు డాక్టర్ లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి మత్తు డాక్టర్ నియమించడంతో పాటు ఇంకా డాక్టర్ల పోస్టులు ఖాళీలు ఉన్నట్లయితే వివరాలు ఇవ్వాలని కోరారు. మత్తు డాక్టర్ వచ్చేంతవరకు అందుబాటులో ఉన్న ప్రైవేటు వైద్యున్ని సంప్రదించి సేవలు కొనసాగించాలన్నారు. ఒక కేసుకు 2 వేలు అడుగుతారని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా అంత ఎందుకని ప్రశ్నించారు. ఎపిఎండిసి సమకూర్చిన ఆక్సిజన్ యూనిట్‌లు అందుబాటులోకి తెచ్చేందుకు జనరేటర్, పైపులైన్ల ఏర్పాటు, ఇతర పనులు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే అవసరమైన నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 4 నెలల్లోగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కావాలని గుత్తేదారులు కోరారు. సిద్దవటం ఆసుపత్రి పనులు వచ్చే నెల 2వ వారంలోగా పూర్తిచేసి అప్పగిస్తామని గుత్తేదారు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ నాగేశ్వరరాజు, డాక్టర్ మాదవరెడ్డి, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ లలితకుమారి, డాక్టర్ ఎల్లారెడ్డి, డాక్టర్ మస్తాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన సంక్షేమమే జగనన్న సంకల్పం

### - ప్రజల సంతోషాలే వైఎస్సార్ సిపి ప్రభుత్వ లక్ష్యం

### - చిట్లూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

**రామాపురం, మే 27ప్రభాతవార్త:**



జన సంక్షేమమే జగన్ సంకల్పమని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండలం చిట్లూరు గ్రామంలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వంను ప్రారంభించారు. పక్కీర్ పల్లె, పాలన్నగారిపల్లె, ఏకిలపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీకాంత్‌రెడ్డి, ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ ప్రజలను అప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి చొరవచూపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి, పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ ్వనాథరెడ్డి, ఏవో నాగమణి, హార్టీకల్చర్ అధికారిణి నాగమణి, వైస్ ఎంపిపిలు రవిశంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, యశ్వంత్‌రెడ్డి, భద్రయ్య, శంకర్‌రెడ్డి, కుమ్మరరెడ్డి, అమరనాథరెడ్డి, రాంబసిరెడ్డి, చంద్రయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, బాబు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆటో - కారు ఢీ

### - ఒకరు మృతి, 17 మందికి గాయాలు

**దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కడప - కర్నూలు జాతీయ రహదారిపై కానగూడూరు సమీపంలో శనివారం ఆటో-కారు ఢీకొనగా సుబ్బమ్మ (45) అనే మహిళ మృతి చెందారు. అలాగే ఆటోలోని 17 మందికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం గొరిగెనూరుకు చెందిన 17 మంది మహిళలు, ఆటో డ్రైవర్ దస్తగిరితో సహా 18 మంది దువ్వూరు మండలం బుక్కాయపల్లె గ్రామంలో ఒక రైతుకు సంబంధించి వేరుశనగ కట్టె పొలం నుంచి తీసేందుకు కూలీకి వచ్చారు. కూలీ పనులు ముగించుకొని సాయంత్రం అదే ఆటోలో గొరిగెనూరు వెళ్తుండగా కానగూడూరు సమీపంలో కారు ఢీకొంది. దీంతో ఆటో సమీపంలోని వంకలో పడిపోవడంతో దూదేకుల సుబ్బమ్మ అనే మహిళ మృతి చెందింది. అలాగే వీరిలో లక్షుమ్మ, లక్ష్మీదేవి, గంగవరం లక్షుమ్మలకు ఎక్కువ గాయాలు కావడంతో వీరి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. మిగిలిన 14 మందికి గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న 17 మంది మహిళలల్లో ఒకరు మృతి చెందగా, 16 మందికి గాయాలు కాగా పరిస్థితి హృదయవిదారకంగా మారింది. వారిని స్థానికులు 108 వాహనంలో చాగలమర్రి, ఆళ్లగడ్డ, ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన సుబ్బమ్మ మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేందుకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసప్తున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు.


# వేసవికాలంలో దొంగతనాతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పిల్లలను ఈతకు వెల్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్రమాదాలు జరగకుండా వాహనదారులు చర్యలు తీసుకోవాలి

### దుకాణదారులు రాత్రిపూట సీసీ కెమరాలు రికార్డింగ్‌లో ఉంచాలి : సీఐ మోహన్‌రెడ్డి

**పీలేరు, మే 27 ప్రబాతవార్తః**



సీసీ కెమరాలను పరిశీలిస్తున్న పోలీసు అదికారులు, విలేకరులతో మాట్లాడుతున్న సీఐ మోహన్‌రెడ్డి

విధి నిర్వహణలో ప్రజలు సహకారం అందించాలని అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి శనివారం అన్నారు. పట్టణంలో ఇల్లు వదిలి ఎవరైనా బయట ప్రాంతాలు ఆలయాలకు, యాత్రలకు వెళ్లాలనుకుంటే వారు తమకు సమాచారం అందిస్తే ఆప్రాంతంలో చోరీలకు తావులేకుండా గస్తీ ఏర్పాటు చేయిస్తామన్నారు. కొంతమంది విద్యుత్ సరఫరా అంతరాయమైనప్పుడు మిద్దెలపైకి వెళ్లి పడుకోవడం, తాళాలు వేకుండా ఉంచడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఈతకు వెళ్లే పిల్లలు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. పిల్లలకు దగ్గర ఉండి ఈత నేర్పించాలి లేనిచో పిల్లలను ఈతకు పంపకూడదన్నారు. ప్రతిరోజు జరిగే ప్రమాదాల గురించి మనం టీవీలలో సోషియల్ మీడియాలలో చూస్తున్నాం తల్లిదండ్రులు పిల్లల పట్ల జా గ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాపిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలకు తావివ్వకుండా వేగం పనికి రానిది, ప్రాణం తిరిగిరానిది అన్న సూచికలను గుర్తించి ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాలన్నారు. ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు ఆదేశాలు మేరకు పట్టణంలో పలు చోట్ల సీసీ కెమరా పుటేజీలను తనిఖీలు చేపట్టారు. పట్టణంలో 40 చోట్ల సీసీ కెమరాలు ఉంచామన్నారు. ఏటీఎం వద్ద నగదు తీసుకునే సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉం డాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. దుకాణ యజమానులు తమ త మ షాపుల యందు ఉన్న సీసీ కెమరాలను ఆన్‌లో ఉంచి రికార్డింగ్‌లో ఉంచాలన్నారు. అనంతరం రాయచోటి క్రైమ్ సీఐ మహ్మద్ బాబాతో కలిసి కమాండ్ కంట్రోల్ గదిలోని సీసీ కెమరాల పనితీరును పరిశీలించారు. మండలంలో పట్టణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# తెలుగుదేశం జెండా తెలుగుజాతికి అండ

### - మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

IVలో

## మహానాడులో మదనపల్లె టిడిపి నాయకులు



మదనపల్లె, మే 27 ప్రభాతవార్త:

రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో మదనపల్లెకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంక టేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు విజయ వంతం కావడంతో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గెలి పొంది మళ్ళీ అధికారాన్ని చేపడుతారన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమావేశం

వీరపునాయునిపల్లె, మే 27, ప్రభాతవార్త :

వీరపునాయునిపల్లెలోని జీవీఎంపీఎస్ఆర్ జూనియర్ కళాశాలలో 1982-84 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం నిర్వహించ నున్నట్లు కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

పులివెందుల, మే 27, ప్రభాతవార్త :

సింహాద్రిపురంలోని పాత కసనూరు రోడ్డు పీర్లచావిడి వద్ద శుక్రవారం రాత్రి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సింహాద్రిపురం ఎస్సై రోశన్ తెలిపారు. వారి నుండి ఒక సెల్‌ఫోన్, రూ.30400 నగదు స్వాధీ నం చేసుకున్నామన్నారు. మండలంలో ఎక్కడైనా మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాం బ్లింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తోంటే తమ దృష్టికి తేవాలని, అలాంటి వారికి నగదు బహుమతులు ఇస్తామని, వారి వివరాలు కూడా గోప్యం గా ఉంచుతామని ఎస్సై రోశన్ తెలిపారు.

## పార్టీకి 25 లక్షల విరాళం ప్రకటించిన జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్, మే 27 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ మహానాడు వేదికపై పార్టీకి తనవంతు 25 లక్షల చెక్కును విరా ళంగా పార్టీ అధినేత నారా చంద్రబాబునా యుడుకు రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్‌మోహన్‌రాజు అంద జేశారు. వేదికపైకి వెళ్లి చంద్రబాబుకు చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబా బునాయుడు జగన్‌రాజును అభినందించారు. పార్టీకోసం మరింత కష్టపడాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో రాజంపేటలో తెలుగుదేశంపార్టీ విజయం సాధించేలా పనిచేయాలని ఆదేశించారు.

## వేసవి దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తప్పని సరి

– ఎస్సై ఎస్ఎండీ షరీఫ్

సంబేపల్లె, మే 27, ప్రభాతవార్త:



ప్రస్తుతం వేసవి సెలవులు అయినందున ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు చేపట్టి సురక్షితంగా ఉండాలని ఎస్సై ఎస్ఎండీ షరీఫ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులు ఉన్నందున చిన్న పిల్లలను బావులు, వంకలు, చెరువులు లాంటి ప్రాంతాలకు సరదాగా ఈత కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. తల్లిదం డ్రులు ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. వేసవి సెలవుల్లో కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాలకు బంధువుల ఇళ్లకు వెళ్లేవారు. వారి విలువైన వస్తువులు డబ్బులు తమతో పాటు తీసుకెళ్లా లన్నారు. లేదా బ్యాంక్ లాకర్ నందు పెట్టుకోవాలన్నారు. అలా జాగ్రత్తలు చేపట్ట డం వల్ల విలువైన డబ్బులు బంగారాన్ని దొంగల బారిన పడకుండా కాపాడుకో వచ్చన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు తిరుగుతున్న ట్లయితే వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి మైనర్ పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వకూదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మన నిర్లక్ష్యం వలన ఎన్నో కుటుంబాలకు తీవ్ర నష్టాన్ని కలిగించినట్లు అవుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని అతి వేగంగా డ్రైవింగ్ చేయ కుండా నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయా లన్నారు. పిల్లలు గుట్కా, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలై మద్యం మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండే వారి జీవితాలను బాగు చేయాలన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఆర్డీవో

బి.కొత్తకోట, మే 27, ప్రభాతవార్త:



బి.కొత్తకోట నగర పంచాయతీ లోని స్థానిక పాశంవీధిలో గల శ్రీసత్య సాయి బాబా మందిరంలో బాబా వారిని మదనపల్లి ఆర్డీవో దినేష్ చంద్ర శనివారం దర్శించు కున్నారు. సత్యసాయి సేవా సమితి ఆహ్వానం మేరకు ఆయన మంది రానికి విచ్చేశారు. భక్తితో సత్యసాయి బాబాకు పూజలు నిర్వహించారు. మందిరం ఆహ్లాదకర వాతావరణంలో ఉందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో సత్యసాయి బాబామందిర్ నిర్వాహకులు శేఖర్, టి.షాజహాన్ ఖాన్ పాల్గొన్నారు.

## లోకాయుక్త, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ

వాల్మీకిపురం, మే 27 ప్రభాతవార్తః



పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీలలో 2019లో ఇచ్చిన ఇంటి పట్టాల పంపిణీ వ్యవహారంపై శనివారం విశ్రాంతి అడిషినల్ ఎస్పీ లోకా యుక్త విచారణ అధికారి గంగరాజు ఆధ్వ ర్యంలో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. 2019లో అప్పటి తహశీల్దారు లు బాలకష్ణమూర్తి, చెంగల్‌రాయులు ఆధ్వర్యంలో తెల్లరేషన్‌కార్డు దారులకు, జర్నలిస్టులకు పట్టాల పంపిణీ జరిగింది. అనర్హులకు పట్టాలు పంపిణీ చేశారని లోకాయుక్తలో ఫిర్యాదులు అందడంతో లోకాయుక్త, రెవెన్యూ అధికారులు సం యుక్తంగా ఫిర్యాదు దారుడి సమక్షంలోనే సమగ్ర విచారణ చేపట్టారు. తదుపరి నివేదికను లోకాయుక్తకు అందిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు మంజుల, ఫిరోజ్‌ఖాన్, సర్వేయర్లు శ్రీనివాసులునాయక్, మురళి నాయక్, వీఆర్వోలు మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానము

కడప మే 27, ప్రభాతవార్త



ఆం.ప్ర. రాష్ట్ర సహకార యూని యన్ "విజయవాడ 8వ బ్యాచ్ "డిప్లమో ఇన్ కోఆపరేటివ్ మేనేజ్ మేంట్ కంప్యూటర్ అప్లికేషన్" కోర్సు 2023 కు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కడప సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలి పారు. కడప నగరం నందలి సహ కార శిక్ష ణా కేంద్రం ద్వారా ఈ సహకార డిప్లమో నిర్వహించబడును. కోర్సు వ్యవధి 6 నెలలు, వైయస్ఆర్, అన్నమయ్య, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నందలి అన్ని రకముల సహకార సంఘములందు, సహకార బ్యాంకుల లో పని చేస్తున్న అభ్యర్థులకు కనీస విద్యార్హత 10 వ తరగతి గా, ఇతరులకు ఇంటర్ మీడి యట్ విద్యార్హతగా నిర్దేశించబడినది. సహకార సంఘాలు, సహకార బ్యాంకుల యందు పనిచేస్తున్న సిబ్బంది ఈ డిప్లమో అర్హత తప్పని సరిగా కలిగి వుండ వలెను. దరఖాస్తు చేసికొను అభ్యర్థులు 02.07.2023 నాటికి 18 సంవత్సర ముల నుండి 45 సం" వయస్సు కలిగి వుండాలి. దరఖాస్తు తో పాటు విద్యా ర్హతలు, సంఘ తీర్మానం, సర్వీసు సర్టిఫికెట్, రు. 6900/- కోర్సు ఫీజు ఆం. ప్ర. రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ పేరు మిద యస్.బి. అకౌంట్ నం: 070510100030345 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచీ, విజయవాడకు ఆన్ లైన్‌లో మాత్రమే జమ చేయవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు సహకార శిక్షణా కేంద్రం కడప, ఇండోర్ స్టేడియం (బిల్డింగ్), కడపకు 01.07.2023 వ తేదిలోపుగా అందచేయ వలేనని, ఇతర వివరము లకు మొబైల్ నంబర్లకు: 9618120532, 9573616794, 9440982 565, 9398866200 9666905048నకు సంప్రదించవచ్చునని ప్రిన్సిపాల్ తెలియ చేశారు. కోర్సు నందు సీట్ల సంఖ్య కేవలం 40 కనుక ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులు త్వరగా అందచేయ వలెనని తెలియచేశారు. జులై 30వ తేది నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతి వేడుకలు

పీలేరు, మే 27 ప్రభాతవార్తః



తాను కొవ్వొత్తిలా కరిగి పోతూ మన అందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి అని మాల మహానాడు రాయల సీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగిరిమడుగు సుభాష్, బాస్ సేన అన్నమయ్య జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు అన్నారు. మాల మహానాడు అన్నమయ్యజిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతి సంద ర్భంగా స్థానిక పీలేరు మండలం మాల మహానాడు కార్యాలయంలో రమా బాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ స్వార్థపూరిత సమా జం కోసం తన పిల్లలను చంపుకుని మనమే తన పిల్లలు అనుకుని తన జీవి తాన్ని దారపోసిన మహనీయురాలని అన్నారు. ఈ దంపతు లిద్దరూ మన జీవి తాల్లో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం పునర్మించారని అన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణీకుమార్, ఎర్రబల్లి మల్లి కార్జున, బాస్ సీనియర్ నాయకులు నారాయణ, రవీంద్ర, ఆనంద్ పాల్గొన్నారు.

## భాస్కర్ ఐటీఐలో అడ్మిషన్లు ప్రారంభం

పీలేరు, మే 27 ప్రభాతవార్తః

స్థానిక చిత్తూరు మార్గంలోని భాస్కర్ ఐటీఐ లో 2023 విద్యార్థులకు ఎలక్ట్రి షియన్'80, డీజిల్ మెకానిక్-20, మోటారు మెకానిక్'20, వైర్‌మ్యాన్'20 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లో నిరు ద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైర్‌మెన్ కోర్సు కు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్తులు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరా లకు 9010051288, 9490418528లను సంప్రదించాలని కోరారు. ఐటీఐ పూర్తి చేసిన విద్యార్తులకు త్వరితగతిన ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు వచ్చేం దుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం సముచితం

వాల్మీకిపురం, మే 27 ప్రభాతవార్తః



భారత ప్రభుత్వం కొత్తగా నిర్మించిన పార్లమెంటు భవనానికి రాజ్యాంగ సష్టికర్త డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ పేరును పెట్టాల్సిందేనని ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపా ధ్యక్షులు బొప్ప సముద్రం శ్రీనివా సులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం మండలంలోని చింత పర్తిలో ఏర్పాటుచేసిన ఏపీ మాల మహానాడు సమావేశంలో హాజరైన మాల మహానాడు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టడం సముచితమని మాల మహానాడు నాయకులు అభిప్రాయపడ్డారు. అనం తరం మాల మహానాడు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, శంకర, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## వానరమా.. తీరేనా నీ దాహార్తి..!!

బి.కొత్తకోట, మే 27, ప్రభాతవార్త:



ఈ మండు వేసవి కాలంలో వేసవి తాపం తీరడానికి మానవ మాత్రులకే ఎంత నీరు, పానీయాలు తాగినా దాహార్తి తీరడం లేదు. ఇక మూగ జీవాల పరిస్థితి మరీ దారు ణంగా తయారైంది. మూగ జీవాలు దాహం తీర్చుకోవ డానికి పడ రాని పాట్లు పడుతున్నాయి. ఇదే కోవలో శనివారం బి.కొత్తకోట మండల కేంద్రంలో ఓ వానరం దాహార్తికి తట్టుకోలేక ఎవరో విసి రేసిన వాటర్ బాటిల్‌లోని తాగు నీటి కోసం వానరం విశ్వ ప్రయత్నం చేసింది. ఆ వానరం తాగునీటి కోసం పడుతున్న బాదను చూసి ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటూ విచారం వ్యక్తం చేయడం విశేషం.

## మహానాడు వేడుకకు తరలిన టిడిపి నాయకులు

రామసముద్రం మే 27, ప్రభాతవార్త



రామసముద్రం మం డ లం నుండి రాజ మహేంద్ర వరంలో జరుగుతున్నటు వంటి మహానాడు కార్యక్రమంలో నంద మూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు మండలం లోని నాయకులు మాజీ జడ్పీటీసీ శివశంకర్, మాజీ మండల అధ్య క్షుడు కృష్ణంరాజు, మురుగ నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సంపద కంటే సంతృప్తి ముఖ్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 27, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం దిశగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా పనిచేస్తున్న వాలంటీర్లకు సంపద కంటే సంతృప్తి ముఖ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సేవలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవా వజ్ర సేవారత్న సేవా మిత్ర పురస్కారాలతో శనివారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్లు జగన్ సైన్యం అని ప్రభుత్వానికి పేద లకు అనుసంధానంగా వాలంటీర్లు పార్టీలకతీతంగా పనిచేస్తున్నారని తెలి పారు. వాలంటీర్లకు సంపద కంటే సంతృప్తి ముఖ్యమని, ప్రతి 50 ఇళ్లకు ఆప్తునిగా వాలంటీర్ మానవ సంబంధాలు మెరుగుపరుస్తున్నారని కొనియా డారు. ఏ రాష్ట్రంలో చేయలేని పని జగన్ వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేశాడని, రానున్న ఎన్నికల తర్వాత వాలంటీర్లకు వేతనాన్ని, గౌరవాన్ని పెంచుతాడని, తమకంటే వాళ్ళని ప్రజలు ఆదరిస్తారని వివరించారు. 40 ఏళ్లుగా పొద్దుటూరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, 2019 జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 600 కోట్లకు పైగా అభివృద్ధి జరిగుతోందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ 100 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. త్వరలో బొల్లవరం గోపికృష్ణ రైస్ మిల్లు నుండి 65 అడుగుల సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని తెలిపారు గత మూడేళ్లుగా కష్టపడి పని చేస్తున్నారని, అలాంటి సేవకులకు సేవా వజ్ర సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో గౌరవించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, బండారు సూర్యనారా యణ, పాలగిరి ఖాజా, నూరీ, కమల్ భాష, సత్యం అరుణమ్మ గోన ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన జిల్లా నేతలు

కడప వైద్యవిభాగం, మే 27, ప్రభాతవార్త:



రాజమండ్రిలో మహానాడు ప్రారంభ మైన వేడుకలలో తెదేపా ప్రతినిధులతో శ్రీభరత్‌తో కలిసి టీడీపీ సాధికార సమితి అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, రాష్ట్ర రైతు కార్యదర్శి వెంకట శివారెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి అఫ్జల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రకాంత్‌కు సేవా రత్న పురస్కారం

ప్రొద్దుటూరు మే 27, ప్రభాతవార్త



ప్రొద్దటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డు 28వ సచివా లయం పరిధిలోని వాలంటీర్ చంద్రకాంత్ కు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సేవా రత్న పురస్కారాన్ని అందించారు శనివారం వాలం టీర్‌కు వందనం అనే కార్యక్రమంలో చంద్రకాంత్ ఈ పురస్కారాన్ని అందు కున్నారు ఈ సందర్భంగా శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు 26వ వార్డ్ ఇంచార్జి పాలగిరి ఖాజా సేవరత్న అందుకున్న బలపనూరు చంద్ర కాంత్ ను ప్రశంశించారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో ఆర్.శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, మే 27, ప్రభాతవార్త:

రాజమహేంద్రవరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయం తి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహానాడు - 2023 మొదటి రోజు నిర్వ హించిన తెదేపా ప్రతినిధుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసరెడ్డి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు

## సేవారత్న అవార్డు పొందిన వాలంటీర్ శిరీషా



నందలూరు, మే 27 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని సచివాలయం మూడులో వాలంటీర్‌గా పని చేస్తున్న తుపాకుల శిరీషాకు రాష్ట్ర ప్రభుత్వం వాలం టీర్‌లకు అందిస్తున్న పురస్కారాల్లో సేవారత్న అవార్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సన్మాన పురస్కారంలో భాగంగా ఆమెను ఎంపిపి శాలువాతో సన్మానించి ప్రభుత్వం నుండి వచ్చిన సిల్వర్ మెడల్‌ను అందించారు. అనంతరం ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్‌లు అందరూ బాగా ప్రజల్లో ఉండి వారికి మీరు చేసే సేవలకు గుర్తింపుగా ఇటువంటి అవార్డులు రావడం జరుగుతుందని ఈ విధంగా మండలంలో ఉన్న వాలంటీర్‌లు సాధించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు అనుదీప్ జయసింహ, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్ కలి ముల్లాఖాన్, నందలూరు ఎంపిటిసి సుబాన్, జిల్లా బీసి కార్యదర్శి తుమ్మ శ్రీధర్, ఎఒ ప్రకాష్, ఇఒపిఆర్‌డి ప్రసాద్, నందలూరు మాజీ ఎంపిటిసి మోడపోతుల రాము, సచివాలయం సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత వాలంటీర్లదే

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మైదుకూరు మే 27, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత వాలం టీర్లదేనని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మైదుకూరు పట్టణంలో గల ఎస్ సి సి ఆర్ కల్యాణమండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారని ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఇంటి దగ్గరకె సేవలు అందిస్తుందన్నారు. ప్రతి 50కుటుంబాలకు ఒక వాలం టీర్ ను నియమించి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు.అనంతరం మైదుకూరు మున్సిపాలిటీ పరిదిలో సోమేసుల శ్వేత, తాటి సుజాత, వీరంరెడ్డి లక్ష్మి నారాయణమ్మ, మదిరేపల్లె లావణ్య అదెల సిసింద్రీ లకు మండల పరిధిలో బండి భారతి, పెర్నపాటి చిన్న వెంకటసుబ్బయ్య, చాగంరెడ్డి సిద్ధారెడ్డి, జొన్నవరం రమేష్ కడప కిరాణ్‌బాబుకు సేవా రత్న బ్రహుమతులు అందచేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మాచు నూరు చంద్ర.వైస్ ప్రెసిడెంట్ మూలె భరత్ రెడ్డి, మైదుకూరు ఎంపీపీ థామస్, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసి డెంట్ మూలె సుధాకర్ రెడ్డి, అట్లూరు సుబ్బారెడ్డి,చేపల షరీఫ్, మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి, ఎంపీడీవో కులాయమ్మ, మున్సిపల్ కమిషనర్ వై రంగస్వామి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్ మే 27, ప్రభాతవార్త



స్థానిక గవర్నమెంట్ హాస్పి టల్‌లో చికిత్స పొందుతున్న ధ్రౌనాది దేవి అనే గర్భిణి మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ప్రొద్దుటూరుకు చెందిన సురే ష్ బాబు జమ్మలమడుగు చెందిన ప్రవీన్ కుమార్ బిపాజిటివ్ రక్తన్ని శనివా రం అందించారు. ఈ కార్యక్రమంలో మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలతో చెలగాటమాడటం ప్రవీణ్‌కు తగదు

వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 27, ప్రభాతవార్త



టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజల జీవితాలతో చెలగాటమాడటం తగదని వైసిపి కౌన్సి లర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విమర్శిం చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోగటం గ్రామం నుండి నుండి వచ్చిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి కుటుంబం కల్తీ మద్యం తయారీలో సిద్ద హస్తులని, కానీ అది గతంలో వ్యాపారంలోనే వుండేదని, కానీ ప్రస్తుతం రాజ కీయాల్లోకి వచ్చారని, ఈ తరుణంలో నారా లోకేష్ యువగళం ప్రొద్దు టూరు కు విచ్చేస్తున్న తరుణంలో అదే ఫార్ములా వాడి త్రాగునీరు కూడా కల్తీ చేసే ప్రయత్నం చేయడం విడ్డూరంగా వుందన్నారు. ప్రవీణ్ ఇంట్లో బ్రాండెడ్ స్టిక్కర్ కలిగిన వాటర్ బాటిల్స్ లో జనరల్ వాటర్‌ను కొంతమందితో నింపేం దుకు సిద్దమయ్యారని విమర్శించారు. మనం ఇంట్లో నిత్యం మట్టి కుండల్లో నీరు వాడితే శుభ్రం చేస్తామని కానీ బాటిల్స్ లో ఆ నీళ్ల నాలుగైదు రోజులు వుండటం వలన ఆ నీరు పాచి పట్టడం, రుచి మారి త్రాగిన వారికి వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం వుందన్నారు. యువగళంలో పాల్గొనే ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఆ నీటిని సేవించ వద్దని సూచించారు.

## ఫుట్‌బాల్ ఆటతో మంచి భవిష్యత్తు



కడప వైద్యవిభాగం, మే 27, ప్రభాతవార్త:

ఫుట్‌బాల్ ఆటతో పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని షాప్ డైరెక్టర్ డాని యల్ ప్రదీప్ అన్నారు. శనివారం స్థానిక సీఎస్ఐ మైదానంలో జిల్లా మినీ ఫుట్ బాల్ టోర్నమెంట్ అండర్-14, 17 బాలుర సీనియర్స్ టోర్నమెంట్ ప్రారంభ మైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ మినీ ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎం.సురేష్ బాబు అధ్యక్షులు, సెక్రటరీ తామస్ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా 400 మంది పిల్లలను ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషమన్నారు. డిస్ట్రిక్ట్ మినీ ఫుట్ బాల్ టోర్నమెంట్ 2023 అధ్యక్షులు ఎం.సురేష్‌బాబు మాట్లా దుతూ క్రికెట్ ముందు 50 ఓవర్లకే ఉండేదని ఇప్పుడు దానిని కుదించి 20 ఓవర్లకే కేటాయించి 20ట్వీంటీ మ్యాచ్‌లు పెట్టడం జరిగిందని అదే మాదిరిగానే ఫుట్ బాల్ టోర్నమెంట్ కూడా 14 నుంచి 15 మంది టీం ఉండేదని ఇప్పుడు కేవలం 6 మందితోనే మినీ ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగు తోంద న్నారు. డీఎస్‌డీఏ ఫుట్ బాల్ శిక్షకుడు అమృతరాజ్ ఆధ్వర్యంలో టోర్న మెంట్ జరుగుతున్నదని తెలిపారు. ఇక్కడికి వచ్చిన పిల్లలందరికీ నీటి వసతి, టిఫిన్, భోజన వసతులు అన్ని ఏర్పాటు ఏయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఫుట్‌బాల్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు బైక్ ర్యాలీ పాల్గోనాలి

మైదుకూరు, మే 27 ప్రభాతవార్త

మే 29 నాడు సోమవారం దువ్వూరు నుండి ఖాజీపేట వరకు జరుగు బైక్ ర్యాలీ లో ప్రతి వైస్సార్సీపీ కార్యకర్త పాల్గొనాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి రాజధానిలో 50వేల పైచిలుకు కుటుంబాలకు సి.యం జగన్ మోహన్ రెడ్డి ఇండ్ల పట్టాలు ఇచ్చారని మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి ఒక్కటి నెరవేర్చిన సందర్భంగా అలాగే నెరవేర్చని హామీలిస్తున్న టీడీపీ మేనిఫెస్టో కి వ్యతిరేకంగా ఈ నిర్వహిస్తున్నట్లు తెలిపారు,వైస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు దోహదపడాలి



పులివెందుల, మే 27, ప్రభాతవార్త ః

మన జీవన విధానంలో పరిశుభ్రత కూడా ఒక భాగమని పులివెందుల మున్సిపల్ ఇన్ ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్‌లు అన్నారు. శనివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా నా జీవన విధానం.. నా పట్టణ పరిశుభ్రత అనే కార్యక్రమానికి సంబంధించి వైఎస్ రాజా రెడ్డి కాంప్లెక్స్‌లో ట్రిపుల్ ఆర్ సెంటరును ఏర్పాటు చేశారు. దీనిని వారు ప్రారంభించి మాట్లాడుతూ మన ఇళ్లల్లో మనకు ఉపయోగపడే వస్తువులైన దుస్తులు, పుస్తకాలు, ఇతర వాటిని ట్రిపుల్ ఆర్ సెంటర్‌లో అందేస్తే వాటిని ఉపయోగపడే వారికి అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేరీ లైఫ్, మేరా స్వచ్ఛ స్వాహర్ అనే పథకాన్ని ప్రారంభించారన్నారు. మున్సిపల్ పరిధిలోని 18 సివాలయాల్లో ప్రజలు ఎవరైనా ఇక్కడకు వచ్చి పనికిరాని వస్తువులను అందించవచ్చని తెలిపారు. అనంతరం ఫ్లకార్డులు విడుదల చేశారు. క్యాక్రమంలో పురపాలక కమిషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళి, మెప్మా అధికారులు నాయుడు, నాగన్న, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## భూ కబ్జా చేస్తున్నారని గ్రామస్థుల ఆందోళన



తంబళ్లపల్లె, మే 27, ప్రభాతవార్త:

ప్రభుత్వం 2007లో ఆర్ ఆండ్‌ఆర్ ప్యాకేజీ కింద మంజూరైన కాలనీలో కొంత మంది భూ కబ్జా చేస్తున్నారని ఆందోళన చేసిన సంఘటన తంబళ్లపల్లెలో వెలుగు చూసింది. తంబళ్లపల్లి మండలం పరసతోపు పంచాయతీ పరసుతోపు కాలనీకి చెందిన గ్రామస్థులు తమ గ్రామంలో ప్రభుత్వ అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేసి కట్టడాలు నిర్మిస్తున్నట్లు శనివారం వారు తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తంబళ్లపల్లె సమీపంలోని చిన్నేరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపునకు గురైన పరసతోపు గ్రామస్థులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద 2007లో అప్పటి ప్రభుత్వం తంబళ్లపల్లెకు సమీపంలో పరసతోపు కాలనీలో పరసతోపు ముంపు బాధితులకు సుమారు 70 ఇళ్లు నిర్మించి ఇచ్చారు. అందులో సీసీ రోడ్లు, తాగునీరు, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేశారు. అందులో ప్రభుత్వ అవసరాలైన కమ్యూనిటీ హాలు, అంగన్‌వాడీ కేంద్రం, ఆలయాల నిర్మాణాల కోసం కొంత భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని కొంత మంది ఆక్రమణదారులు రెవెన్యూ అధికారులతో లాలూచీ పడి అక్రమంగా ఇండ్ల నిర్మానాలు చేపడుతున్నారు. ఈ విషయమై గ్రామస్థులు ఉదయం మూకుమ్మడిగా తహసీల్దార్ కార్యాలయం చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి అక్రమ నిర్మాణాలను ఆపాలని నినాదాలు చేశారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమం ఉధృతం చేయడంతో పాటు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం తమ సమస్యల వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే తహసీల్దార్ లేకపోవడంతో కింది స్థాయి అధికారులు వినతిపత్రం తీసుకోలేదని ఆందోళనకారులు విలేకరుల ముందు వాపోయారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పరసతోపు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహానాడులో చంద్రబాబుకు వెండి గద బహుకరణ



మదనపల్లె, మే 27 ప్రభాతవార్త:

రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వెండి గదను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుక్షేత్రంలాంటి వైఎస్ఆర్ ప్రభుత్వం మీద యుద్ధానికి సిద్ధం కావాలని సూచనగా ఈగదను బహుకరించడం జరిగిందన్నారు. అసెంబ్లీలో చంద్రబాబునాయుడు కుటుంబసభ్యులను అవమానించినపుడు మళ్ళీ తాను గెలిచి ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెడుతాను ఇది గౌరవ సభ కాదు, కురుక్షేత్ర సభ అని సభనుంచి బయటకు రావాడం తెలిసిందే అన్నారు. ఇందుకు గుర్తుగా కురుక్షేత్రం లాంటి రాబోయే ఎన్నికల్లో సిద్ధం కావాలని గదను బహుకరించడం జరిగిందన్నారు.

## నేడు ఉచిత ఖత్నా కార్యక్రమం



ఎర్రగుంట్ల, మే 27 ప్రభాతవార్త :

స్థానిక దొండపాడు రోడ్డులో గల హిదాయ మసీదులో ఆదివారం ఉదయం 8 గంటలకు ముస్లిం మరియు నూర్ భాష పిల్లలకు ఉచితంగా సున్తీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మస్జిద్-హిదాయ కమిటీ అధ్యక్షుడు ఎస్. కమల్ భాష తెలిపారు. ఇంతకుముందు పేర్లునమోదు చేసుకున్న వారికి మరియు నమోదు చేసుకొని వారు ఎవరైనా వచ్చినా కూడా కథనాద్ చేస్తామని 9866454167, 9885098827 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## జెడ్‌హెచ్‌డీసీ భూములపై స్పందించిన అధికారులు

ఓబులవారిపల్లె, మే 27, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలోని జెడ్‌హెచ్‌డీసీ భూములకు సంబంధించిన పలువురు అర్హుల భూములను ఆక్రమించి అనుభవిస్తుండడం వల్ల లబ్ధిదారులు తమ భూములను తమకు అప్పగించాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడంతో వారు స్పందించి భూములపై ప్రక్షాళన చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు వారి భూములు వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వరుస కథనాలు పత్రికలో రావడంతో అధికారులు స్పందించి వారి సమస్యలు పరిష్కరించి రికార్డుల ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ భూ పంపిణీ చేస్తామని తెలిపారు.


## ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, మే 27ప్రభాతవార్త:



ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద శనివారం కడప పద్మ ప్రియ స్టూడియోస్ అధినేత కారపురెడ్డి చంద్రారెడ్డి, అమ్మకీర్తిశేషులు కారపురెడ్డి జయమ్మ జ్ఞాపకార్థం భోజనాలు ఏర్పాటు చేశారు. రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో నిరంతరం ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద పేద ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ ఫోటో స్టూడియో యూనియన్ ప్రతినిధులు ప్రగతి శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజురావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించండి



సుండుపల్లి, మే 27ప్రభాతవార్త:

ప్రస్తుతం వేసవి సెలవలు పిల్లలకు పాఠశాల సెలవలు ఉన్నందున ప్రయాణాలు, విహార యాత్రలకు వెళ్లువారు తమ ఇళ్లలోని విలువైన వస్తువులు, బ్యాంకు లాకర్, లేక వారికి సురక్షితమైన చోట బంగారు విలువైనా వస్తువులు దాచుకోవాలని సుండుపల్లి ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు ఈత కొరకు బావులు కుంటల్లోకి వెళ్లి ప్రనమాదాలకు గురికావడం జరుగుతుందని కనుక జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయమని ప్రోత్సహించయూడదన్నారు. పెద్దలు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రమాదాలు నివారించాలని, పిల్లలు చేడు అలవాట్లకు గురి కాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

## మహానాడులో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి, మే 27ప్రభాతవార్త:



తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి గ్రామంలో జరుగుతున్న టీడీపీ మహానాడు కార్యక్రమంలో ఈసారి మహానాడు వేదికను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లు ప్రసాద్‌బాబు చెప్పారు. మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు, ఈ రెండింటికీ రాజమహేంద్రవరం వేదిక కానుందన్నారు. 1993లో రాజమహేంద్రవరంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. 1994లో తెదేపా అధికారంలోకి వచ్చింది. మళ్లీ 30 ఏళ్ల తరువాత ఇప్పుడు మరోసారి రాజమహేంద్రవరంలోనే ఘనంగా మహానాడు కార్యక్రమాన్ని జరుగుతోంది. 2024 మళ్లీ తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజమహేంద్రవరం మహానాడుతో రానున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మహిళల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు

రాయచోటి టౌన్, మే 27ప్రభాతవార్త:



మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, రుతుచక్ర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గంగా ప్రసాద్, మెడికల్ అధికారులు డిఆర్ రాధి, డిఆర్ శ్రావణిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసందించారు. మహిళలు నెలసరి సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐరన్‌ఉష్టిగా లభించే పౌష్టిహారం తీసుకోవాలని సూచించారు. మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ మల్లికార్జున, మెప్మా సిఎంఎం అబ్బాస్, సివోలు, ఆర్పీలు, ఎఎన్ఎంలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆకేపాటిని సన్మానించిన మేడా



రాజంపేట అర్బన్, మే 27 ప్రభాతవార్త

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి టిబి రోగులను 200 మందిని దత్తత తీసుకున్నందుకు అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేయడం సంతోషకరమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అమర్‌నాథ్‌రెడ్డి ప్రశంసాపత్రం అందుకొన్న శుభసందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటు చేసిన అభినందన సభలో అమర్‌నాథ్‌రెడ్డిని ఎమ్మెల్యే మేడా దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, డిప్యూడి డిఎంహెచ్ఓ డాక్టర్ చిన్నిక్రిష్ణ, గవర్నమెంట్ ప్లీడరు వి.గురుప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డాక్టర్ శైలజా, డాక్టర్ సాని శేఖర్, డాక్టర్ సృజన, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తొలగింపు

ఓబులవారిపల్లె, మే 27, ప్రభాతవార్త:

ఇటీవల ఓబులవారిపల్లె మండలం ఏపీఎండీసీ కార్యాలయంలో జరిగిన అక్రమ రవాణా ముగ్గురాయి సరఫరాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిద్దారెడ్డి అనే ఉద్యోగిని విధుల నుంచి తొలగించినట్లు విజయవాడ ప్రధాన కార్యాలయం ఎండీ ఆదేశాలు జారీ చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఏది ఏమైనా ఏపీఎండీసీ సంస్థలో ప్రక్షాళన దిశగా అక్రమ ముగ్గురాయిని తరలించి దోషులను వేటాడి నిగ్గు తేల్చేలా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా విజిలెన్స్ అధికారులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై విచారణ చేపట్టి తప్పు చేసిన నిందితులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అధికారుల గుండెల్లో గుబులు మొదలై ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరిపై నేరారోపణ వస్తుందోనని పలువురు భయభ్రాంతులకు గురవుతున్నట్లు సమాచారం. విచారణలో తప్పు చేసిన వారు శిక్షార్హులని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా రక్తదానం

ప్రొద్దుటూరు, మే 27, ప్రభాతవార్త:



తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా 100వ మహానాడులో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు రక్తదానం చేశారు శనివారం రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న 100వ మహానాడులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వేలాది కార్యకర్తలు తమ రక్తాన్ని దానం చేశారు. కడప జిల్లాకు చెందిన తెలుగు యువత నాయకులు నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగు యువత నాయకులు పలుగొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో చేరి తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలలకే అధికారం చేపట్టిన స్వర్గీయ ఎన్టీఆర్ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం మండల వ్యవస్థ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు అలాంటి మహా నాయకుడు జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం తెలుగు యువత మండల అధ్యక్షుడు వెంగాలయపల్లి శ్రీనివాసుల రెడ్డి,కడప జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,పూజల సూర్య భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా దివానే సాహెబ్ ఉరుసు మహోత్సవం

గాలివీడు, మే 27ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పెద్దూరు కస్బాలో వెలసిన గాలివీడు మస్తాన్ (దివానే సాహెబ్) స్వామివారి ఉరుసు మహోత్సవం శుక్రవారం గంధం, శనివారం ఉరుసు మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దివానే సాహెబ్ స్వామివారి ఉరుసు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వివిధ పట్టణ ప్రాంతాలకు చెందిన స్వాముల పర్యవేక్షణలో గంధం తయారు చేశారు. వాటిని ప్రత్యేక బిందెలతో నింపి పూలమాలలతో అలంకరించి తలపై పెట్టుకుని ఆ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవంలో డ్రమ్స్ ప్రత్యేక ఆకర్షణగా యువత ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది. రెండు రోజుల ఖవాలీ పోటీలు ఘనంగా జరిగాయి. ఉరుసులో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం దివానే సాహెబ్ స్వామివారికి ప్రత్యేక ఫాతెమా నిర్వహించారు.

## పండ్ల తోట రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తాం

### - ఎమ్మెల్యే కొరముట్ల



ఓబులవారిపల్లె, మే 27, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజక వర్గంలో ఇటీవల పెనుగాలులతో నేలకొరిగిన అరటి, బొప్పాయి పండ్ల తోటల రైతులకు నష్టపరిహారం అందేలా చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. అంతేకాకుండా రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని విధాలా రైతు నష్టపరిహారం నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఓబులవారిపల్లె మండలంలో బోటిమీదపల్లె, కాకర్లవారిపల్లి, మంగళంపల్లి తదితర పంచాయతీల్లో గడప గడప కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు. రైతులు, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అన్ని విధాలా నష్టపోయిన పండ్ల తోటల రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, ఉప ఎంపీపీ గిరిబాబునాయుడు, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపైన దర్శనమిచ్చిన శ్రీవారు



బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి పలు రకాల విశేష పూజలను ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో శివయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం గరుడ వాహనంపైన స్వామివారు పుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవం వెంబడి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భక్తాదులందరూ భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు రమేష్ శర్మ బ్రహ్మోత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్యతో పాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులు చెంచురత్నం, శివారెడ్డి, జయరామిరెడ్డి, చిన్ని సురేష్ బాబు, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## వేలంపాట నిర్వహణ



వేంపల్లె, మే 27, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థాన కల్యాణ మండపాన్ని రెండేళ్లపాటు బాడుగకు ఇచ్చేందుకు శనివారం దేవస్థాన అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఏడాదికి రూ.4.35 లక్షలకు రాజేష్ అనే వ్యక్తి పాటలో దక్కించు కున్నారు. ఈ వేలంలో ఆలయ ఛైర్మన్ కురాకుల వెంకటేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

### సిఐటియు నేతలు రామాంజులు, రవికుమార్

రాజంపేట అర్బన్, మే 27 ప్రభాతవార్త



పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు సి.రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల వైద్యం కోసం ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసే అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజంపేటలో పెద్దఎత్తున భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లయితే కార్మికులకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఓబయ్య, ప్రసాద్, లక్ష్మీదేవి, మధు, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు మట్కా బీటర్లు అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, మే 27, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నడింపల్లి సమితి కార్యాలయం వద్ద ఇరువురు మట్కా ఆడుతుండడంతో వారిని అరెస్టు చేసినట్లు ప్రొద్దుటూరు 2వ పట్టణ ఇన్‌స్పెక్టర్ జి.ఇబ్రహీం తెలిపారు. ఆయన వివరాల మేరకు తమ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు శనివారం దస్తగిరిపేటకు చెందిన అనీష్ బాషా, నడింపల్లెకు చెందిన జమాలమ్మ అనే ఇరువురు మట్కా ఆడుతుండడంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.7850 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



మహానాడులో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, లింగారెడ్డి, అమీర్ బాబులు

## వాలంటీర్ సేవా మిత్ర, రత్న, వజ్ర పురస్కారాలు ప్రధానోత్సవం



బ్రహ్మంగారి మఠం, మే 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా గ్రామ, వార్డు వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తున్న వాలంటీర్లకు వందనం అంటూ మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లి రఘు రామి రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వేమారెడ్డి అన్నదాన సత్రం నందు ఎంపీపి వీరనారాయణ రెడ్డి అధ్యక్షతన వాలంటర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసన సభ్యులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ నాడు-నేడు, అమ్మ ఒడి, విద్యా దీవెన, రైతు భరోసా, జగనన్న గోరు ముద్ద, వైఎస్సార్ ఆసరా, వాహనం ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడి, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఈబీసి నేస్తం, జగనన్న చేదోడు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ వాహన మిత్ర, కాపు నేస్తం, కాపు ఇన్సురెన్స్, నవరత్నాలు లాంటి మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా మండల పరిధిలోని 36470 మంది లబ్ధిదారులకు 1014620397 రూపాయలు లబ్ధి చేకూర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే సాధ్యం అని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వంలో కోడి కూతతోనే ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేస్తున్న విధానం అభినందించదగ్గ విషయంగా లబ్ధిదారులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు రత్న కుమార్ యాదవ్, మార్కెట్ యార్డు ఛైర్మెన్ భర్త శంకర్ రెడ్డి, సర్పంచ్‌లు రామయ్య, రాయపురెడ్డి లక్ష్మీదేవి, చెన్నకృష్ణా రెడ్డి, అమీర్ బాష, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, ఎంపీటీసీలు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## హత్యకేసులో నిందితుడు అరెస్టు



నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసు ఉన్నతాధికారులు

కేవి.పల్లె, మే 27 ప్రభాతవార్తః

హత్యకేసులో నిందితులను అరెస్టుచేసినట్లు సీఐ నాగేంద్ర వివరాలు తెలిపారు.మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పెద్దతాండాకు చెందిన నరసింహులును ఈనెల 24 వ తేదీన ఇదే పంచాయతీ దేవాండ్ల పల్లెకు చెందిన రాజన్న పాతవడ్డి పల్లెకు చెందిన నాగులయ్యలు కలిసి కర్రతో కొట్టి హత్యచేశారు. విరిద్దరికి మతుడు నరసింహులుకు మధ్య ఇంటి నిర్మాణ పనులలో నగదు విషయమై ఘర్షణ జరిగింది. ఈఘర్షణలో ఆగ్రహించిన రాజన్న, నాగులయ్యలు , నరసింహులు తలపై బలంగాకొట్టారు,. నరసింహులు కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ ఆధ్వర్యంలో కేసును త్వరగా చేదించారు. నిందితుడైన రాజన్న, నాగులయ్యలను శుక్రవారం మధ్యాహ్నం దేవాండ్లపల్లెకు సమీపంలోఆముదాల గుట్ట వద్ద అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. హత్యకేసులోని నిందుతులను అరెస్టుచేసిన సీఐ నాగేంద్ర, ఎస్సై లోకేష్‌లను ఎస్పీ గంగాధరరావు అభినందించారు.

## మహానాడులో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, మే 27ప్రభాతవార్త:

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి వద్ద రెండు రోజులు పాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో శనివారం మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు స్నేహితులను కలవడం రాజకీయం శాలపై చర్చించడం క్షేమ సమాచారాలు ఒకరినొకరిని అడిగి తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రాల నుంచి అశేష జనవాహిని హాజరు కావడం పట్ల వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని రాంప్రసాద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మొదట రోజు కార్యక్రమానికి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గంటా నరహరి చల్లాబాబు, టిడిపి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు పండిట్ నెహ్రూ



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి, తదితరులు

వేంపల్లె, మే 27, ప్రభాతవార్త ః

భారతరత్న, దేశ తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప దార్శనికుడని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లెలో నెహ్రూ 59వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ ధనవంతుల కుటుంబంలో పుట్టినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం పలు జైళ్లలో దుర్భర జీవితం గడిపారన్నారు. దేశ తొలి ప్రధానిగా 17ఏళ్లు పరిపాలించిన పరిపాలనాదక్షుడు, నవభారత నిర్మాత అన్నారు. అలాగే స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులు 104వ వర్ధంతిని శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కందుకూరి గొప్ప సంఘ సంస్కర్త, స్త్రీ జనోద్ధారకుడు, తెలుగు భాషోద్ధారకుడు అని తులసిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



గోపవరం,మే 27 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి జేష్ఠ మాసం రెండవ శనివారం సందర్భంగా ఉదయం నుంచి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. సమీప గ్రామాల నుంచి అధిక శాతం భక్తులు పాల్గొన్నారు. చీడ పీడ పిశాశాల భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురైన ఎంతో మంది అభాగ్యులకు శ్రీ స్వామి దర్శనంతో వారి జీవితంలోకి నూతన వెలుగు రేఖలు వ్యాప్తి చెందుతున్నాయి. అనంతరం కన్నుల పండుగగా స్వామి అలంకరణలను తిలకించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసారు. ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని అనేక మంది భక్తులు స్వామిని దర్శించుకొన్నారు.హైదరాబాద్‌కు చెందిన గోపాల్ యాదవ్ వీరి కుటుంబీకులు ఆలయం వద్ద అన్నదానానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందచేసారు. దీర్ఘకాలిక వ్యాదులతో భాదపడే వారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనంతో ఉపశమనం కలుగుతుందని భక్తుల నమ్మకం కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.